# అంతరాంతరాలు

వి.వి.రమణారావు




రైట్, రైట్, రైట్, క్లీనరు కుర్రాడు గుక్కపట్టి అరుస్తున్నాడు. జనం హడావిడిగా తప్పుకున్నారు. బస్సు నెమ్మదిగా స్టాండులోకి వచ్చి ఆగింది. బస్సులోంచి డ్రైవరు, తలుపు తీసుకుని హుందాగా, మహారాజులా బయటికి దిగాడు. కండక్టరు బస్సుమీద ఉన్న ఏలూరు అన్న బోర్డు తీసి, విజయవాడ అని రాసి ఉన్న బోర్డు తగిలించాడు.

'అలివేలూ! బస్సెక్కు — చంటాడు జాగ్రత్త. ఒరే సూరీ! అక్కడికేరా? ఇటు చిన్నాగాడు ఏడి? ఏడీ వీడు?' వెంకట్రావు గాబరాపడుతూ బస్సులోకి వాగుతూ తోసాడు. అలివేలు కూడా అతని వెంటే రావు పరుగుపెట్టినంత వేగంతో వచ్చింది.

'చిన్న ఏడిరా? ఏడి వీడూ?' వెంకట్రావు గాభరాగా అరిచాడు.

'అబ్బ! వాడి చేతిలో కనిపించడం లేదూ? బుట్ట వెనకాల! ఊరికే అరుస్తా వెందుకూ?

వెంకట్రావు ఖస్సుమనబోయి చుట్టూ ఉన్న జనాన్ని చూసి ఊరుకున్నాడు. అందరూ బస్సెక్కారు. 'ఒరే సూరీ! వెనక్కెక్కడి కిరా? ముందుసీట్లో కూచో!'

'ముందుసీటు లేడీసుకిదన్నా!' వెంకట్రావు బస్సంతా చూసాడు. ఎక్కడా 'స్త్రీలు' అని రాసి కనిపించలేదు. 'కాదురా! వాళ్ళు వెనకని కూచుంటారు. ముందుకిరా!' అని చెప్పి డ్రైవరు వెనకనే ఉన్న ముందు సీట్లో కిటికీ దగ్గరకు పోబోయాడు వెంకట్రావు. ఇంతలో వేలుపట్టుకుని అంతవరకూ వచ్చిన చిన్నాడు చటుక్కున దూకి కిటికీ దగ్గర చేరిపోయాడు. 'వెధవకి అప్పటికి తొందరే' విసుక్కున్నాడు వెంకట్రావు. కిటికీ ఈ చివర్న కూచుంటే వే బాగుంటుంది' అనుకుని 'ఒరే సూరీ! నువ్వు తమ్ముడి దగ్గర కెళ్ళు. అమ్మ నా పక్కని కూచుంటుంది. జాగ్రత్త! కిటికీ లోంచి చేతులు బయటికి పెట్టినా, కొనుక్కోడానికి ఏమైనా వస్తే కొనమని అడిగినా చంపేస్తాను జాగ్రత్త' అన్నాడు. సూరీ, చిన్నాడూ బుద్ధిగా తల లూపారు. చిన్నాడు కిటికీ దగ్గరగా కూచున్నాడు. సూరికూడా వాడి భుజంమీద నించి చెయ్యి వేసి కిటికీ కమ్మి పట్టుకొని కిటికీకి సాధ్యమైనంత దగ్గరగా కూచున్నాడు. సూరి అలా కూచోడం చిన్నాడికి ఇబ్బందిగా వున్నా, మాట్లాడితే, వాడిని అటు వేపు ఎక్కడ పంపేయ్యమంటాడో అని భయంవేసి మాట్లాడకుండా కూర్చున్నాడు. వాళ్లలా కూచోడం వల్ల, వెంకట్రావుకి, అలివేలుకూ, సుఖంగా కూచోడానికి జాగా

దొరికింది. కాని, సర్దుకున్నాక వెంకట్రావు సామానంతా ఓసారి లెక్క చూశాడు. రెండు బుట్టలు. ఓ క్రెడిట్ పెట్టె. మరచెంబు. పాన్పూ, ఎర్ర తోలుపెట్టె! ఎర్ర తోలు పెట్టె!! 'ఓరి నా రీ! ఎర్ర తోలుపెట్టె దిదా?' వెంకట్రావుకి అది కనిపించకపోయే సరికి గుండెలు గుబ గుబ లాడేయి. వాళ్ళకున్న విలువైన వస్తువలన్నీ అందులోనే ఉన్నాయి. 'అదుగో నా ...!' సూరి చూపించేడు. వెనక్కి రామచంద్రయ్య సూరి వెళ్ళినప్పుడు అక్కడ తల మిదున్న ఖాళీ స్థలంలో మధ్య సీట్లు దగ్గర పెట్టేసాడు. వెంకట్రావు మనసు కుదుటపడింది. 'అక్కడెందుకురా, ఇక్కడికి తెచ్చేస్తానుండు' అని లేవబోయాడు. అలివేలు వారించింది. 'అక్కడే ఉండనివ్వండి. ఇక్కడ స్థలమెక్కడుంది?' వెంకట్రావు చుట్టూ చూశాడు. నిజమే! ఎక్కడా స్థలం లేదు. ఎప్పుడెక్కారో, వాళ్ళెక్కగానే ఓ ఇరవయి మందెక్కి సామానన్నీ ఎక్కడపడితే అక్కడ పడేసారు. విధిలేక కూచున్నాడు వెంకట్రావు. కాని అతని మనసులో ఆ పెట్టె దూరంగా ఉండడం అంత నమ్మకంగా లేదు.

ఒక పావుగంట గడిచింది. డ్రైవరు రాలేదు. వేసంకాలం ఎండ వేడి బస్సు రేకులలోంచి గుబ గుబ లాడిస్తూంది. గొంతుక తడారుకుపోతూంది. ఒళ్ళంతా చెమటలు పట్టేస్తున్నాయి. గాలి ఆడడం లేదు. చంటాడు సన్నగా రాగం మొదలు పెట్టాడు. 'అక్కడ విసినికర్ర లమ్ముతున్నారు, ఒకటి పట్రండి చంటాడికి కాస్త విసరొచ్చు' అంది అలివేలు. అవి రంగు రంగుల విసినికర్రలు. మడిచేస్తే గుప్పిట్లో పెట్టుకోవచ్చు. జనం ఒక్కొక్కళ్ళు ఎక్కి ఖాళీ జాగాల్లో సర్దుకుంటున్నారు. వెంకట్రావుకి ఇప్పుడు దిగడం ఇష్టం లేదు. అందుకు రెండు కారణాలు. ఒకటి బస్సు కదిలాక విసనకర్రలు శుద్ధ దండుగ. ఎందుకూ పనికిరాకుండా పోతాయి. [illegible]! మహా అయితే ఓ పది నిముషాలు. ఆ విసనకర్రలమ్మే వెధవలు పది పైసలని నలభై, యాభై పైసలు తీస్తారు. బస్సు ప్రాంతం ధరలన్నీ విపరీతం. ఇంకోటి, ఇప్పుడు తను లేస్తే ఎవరైనా ఆడకుర్రది గనక వస్తే, ఇది ఆడవాళ్ళ సీటు అనుకుని 'కొంచెం జరుగుతోమ్మా' అని చెప్పి అలివేలుని జరిపి తను కూర్చోవచ్చు. అప్పుడు తను వెనక్కిపోయి నుంచోవాలి. అక్కడ స్థలం లేకపోతే నుంచోవాలి. ఈ కారణాలవల్ల వెంకట్రావు అలివేలు మాటలు వినబడ్డా కదలలేదు. ఇరికే చూస్తూ కూర్చుండిపోయాడు. అలివేలు ఊరుకోలేదు. బాగా ఎగసన తోస్తే గాని కదలడని ఆమెకు తెలుసు. మళ్ళీ మళ్ళీ ఆ మాటే అడిగింది. వెంకట్రావుకి కోపమొచ్చింది. విసుక్కున్నాడు. విసుక్కున్నాక రెండో కారణం చెప్పాడు. అలివేలు మరి జవాబు చెప్పలేదు. 'నోరు ముయ్యి వెధవా!' అని చంటాడిని ఒకటివేసి, రాగం పెంచితే వాడిని గుండెలకి హత్తుకుని సముదాయించడం మొదలెట్టింది. తాను చెప్పిన కారణం ఆమె నమ్మదని, తను డబ్బులు వృధా అని, విసినికర్రలు తేవడం లేదని ఆమె అనుకుంటూందని వెంకట్రావుకి అనుమానం కలిగింది. అయినా బిగిసుకుని కూర్చున్నాడు.

డ్రైవరు వచ్చాడు. మహారాజా ఏనుగెక్కినంత ఠీవితో బస్సెక్కి వెనక్కి ఓసారి కలయచూశాడు. వెంకట్రావు సర్దుకుని కూర్చున్నాడు. కండక్టరు బస్సెక్కి డ్రైవరుతో ఏదో మాట్లాడ్డం మొదలెట్టాడు. అతని చేతిలో టికెట్టు పుస్తకాలు ఉన్నాయి. వాటిని చూసి వెంకట్రావు జేబులో ఉన్న పర్సు తీసి, పది రూపాయల నోటు తీసి, చేతులో పట్టుకున్నాడు. 'రానివ్వండి. తొందరెందుకూ' అంది అలివేలు. ఆమె పసుపుకున్న రోజుల్లో, కొందరు మాట్లాడుకుంటూ బస్సుల్లో ఎక్కినప్పుడు కండక్టరు టికెట్లు చింపాక తీరిగ్గా జేబులో చేతులు పెట్టి డబ్బులు తీసేవారు. అలాంటి వారిని చూస్తే అలివేలుకి ఆశ్చర్యం కలిగేది. వెంకట్రావు ఎప్పుడూ అలాగుట తర్వాత చేసే పనిని గురించి ముందుగానే ఆలోచించడం చూస్తే ఆమెకి చిరాకేసేది.

'ఎంతకీ రాడేం కండక్టరు?' అనుకున్నాడు వెంకట్రావు. అతని చేతిలో ఉన్న నోటు చెమటకి తడిసిపోతూంది. దాన్ని ఆ చేతిలోంచి ఈ చేతిలోకి, ఈ చేతిలోంచి ఆ చేతిలోకి మారుస్తున్నాడు. చివరికి ఎలా అయితేనేం కండక్టరు వెంకట్రావు దగ్గరకి వచ్చాడు 'ఎక్కడికి సార్' అన్నాడు.

'విజయవాడకి, మూడు' అక్కడని జవాబు చెప్పాడు వెంకట్రావు. కండక్టరు పది రూపాయల నోటు సంచీలో పడేసుకుని, మూడు రెండూ నలభై టిక్కెట్లు చింపి వెంకట్రావు చేతిలో పెట్టాడు. వెంకట్రావు గబ గబ మనసులో లెక్కేసుకున్నాడు. 'మూడు రెళ్ళు ఆరు, మూడు నలభయిలు నూట ఇరవయి. ఏడూ ఇరవయి. ఇంకా తనకు రెండు రూపాయల ఎనభయి పైసలు రావాలి.' కండక్టరు సంచీలోంచి ఓ పాత రెండ్రూపాయల నోటు తీసి, దాన్ని సాఫుచేసి, వెంకట్రావు చేతిలో పెట్టాడు. తర్వాత ఓ అర్ధరూపాయి కాసు, ఇరవయి పైసలు బిళ్ళ వెంకట్రావు చేతిలో పెట్టి అదోలా నవ్వి 'ఆడవాళ్ళ సీట్లలో కూర్చున్నారు తెలిసేనా సార్' అని వెనక సీటుకి వెళ్ళిపోయాడు టిక్కెట్టివ్వడానికి. వెంకట్రావు గుండె గుభేలుమంది. 'ఇది ఆడవాళ్ళ సీటని ఎక్కడ రాసారు?' అడిగాడు. కండక్టరు వెనక్కి తిరిగి 'రాయలేదు సార్! ముందు సీట్లన్నీ ఆడవాళ్ళకే, అయినా ఇప్పుడేం ఫర్వాలేదులెండి! కూర్చోండి' అన్నాడు. 'మరి మిగతా పది పైసలూ ఇవ్వలేదే?' వెంకట్రావు అడగబోయాడు. అప్పటికే కండక్టరు డ్రైవరు దగ్గరకి వెళ్ళిపోయాడు. 'సర్లే మళ్ళీ వచ్చాక అడుగుదాం' అని వెంకట్రావు ముందుకి తిరిగి కూర్చున్నాడు. అయినా అతని మనసులో ఏ మూలో చిన్న అనుమానం బయలుదేరింది. 'కొంప తీసి ఆ పది పైసలూ ఎగ్గొడతాడు కదా! వాలకం చూస్తే ఇంక ఇచ్చేటట్టు లేడు. చిల్లరిచ్చేటప్పుడు తనని చూసి నవ్వాడు. అది ఆ పది పైసలూ తనుంచుకుంటానందుకు కాబోలు. వెధవ నీడి నవ్వుకి తనెందుకు డబ్బు లివ్వాలి. ఇటువేస్తే పది పైసలు పడేసి ఆ పది పైసలూ పుచ్చుకోవాలి. ఏం పది పైసలూ ఊరికే వస్తాయనుకున్నాడా?'

వెంకట్రావు బస్సంతా ఓసారి చూశాడు. అక్కడా, అక్కడా, ఒకటే ఆడ సీట్లు వస్తే మగవాళ్ళు బస్సంతా నిండిపోయుంది. తన వెనక సీటులో కూడా, ఆ వెనక [illegible] ఆడవాళ్ళు నాలుగు సీట్లు మిగిలాయి. అంతా మగాళ్ళే. ఇంకెవరైనా ఆడవాళ్ళు ఎక్కితే లేవాల్సి వుంటుంది. [illegible] తేలిగ్గా. వనవాళ్ళు లేచి ఖాళీ చెయ్యాలి. 'దేవుడి దయవల

లేదే, వాడెవాళ్ళు వస్తే, బాగుండును' అను కున్నాడు వెంకట్రావు. కండక్టరు తాడు లాగి 'టన్, టన్' మని చప్పుడు చేసి బస్సు కదలడానికి సిగ్నలు ఇచ్చాడు. డ్రైవరు ఇంజను స్టార్టు చేశాడు. వెంకట్రావు 'అమ్మయ్య' అనుకున్నాడు.

అంతలో తలుపు తీసుకుని ఓ పదిమంది బిలబిలా ఎక్కేశారు. అందులో సగం మంది కాకీ దుస్తుల్లో వున్నారు. మిగతా వాళ్ళు మామూలు దుస్తుల్లో వున్నారు. ఒక చక్కనైనటువంటి అమ్మాయి కూడా వుంది. ఆ అమ్మాయి తనని తన్నుకుని అలివేలు పక్కన కూర్చుంటుం దేమోనని హడలి పోయాడు వెంకట్రావు. ఆ అమ్మాయి వేపు చూడ కుండా తల కిటికీవేపు తిప్పేశాడు. కాని ఆ అమ్మాయి అసలు కూర్చుంటానన్న ధ్యాసలోనే ఉన్నట్టు లేదు. ఏదో పక్క మనిషితో మాట్లాడుతూ నిలుచుంది. ఆమె పక్కనున్న ఒకళ్ళిద్దరు మొగాళ్ళు మాత్రం వెంకట్రావు వేపు కొరకొరా చూసి నట్టు అనిపించింది వెంకట్రావుకి. వెంకట్రావు మనసులో ఏదో ఎక్కువయినా, పైకి లేని ధైర్యం తెచ్చుకొని కూర్చున్నాడు. ఒకవేళ ఆ పక్కనున్న మొగాళ్ళైన రమ్మని తనతో దెబ్బలాటకి దిగొచ్చు. 'మిస్టర్! ఆడమనిషి నిలబడి ఉంటే ఇలా కూర్చుని ఉన్నావేం? లేచి చోటు ఇవ్వ కూడదూ?' అని ఎవడయినా అనొచ్చు. అప్పుడు తనేం చెప్పాలో మనసులో ఇలా చిలకడం మొదలెట్టాడు. 'హావ్ యు ఎవర్ థింక్ ఆఫ్ మి? నేనెవర్నో తెలుసా? అమూల్ ఎ అసిస్టెంట్ డివిజనల్ క్లర్క్ ఇన్ అకౌంట్స్ ఆఫీస్. ఈ బస్సులో ఎక్కేవా స్త్రీలు అని రాసి లేదు. అందుకని ఎక్కి కూర్చున్నాను. నేనూ డబ్బులు చెల్లించే వాడినే. స్త్రీలు అని ఇక్కడ రాసున్నాడు ఆడవాళ్ళని ఎక్కనిస్తే అక్కడే కూర్చో పెట్టొచ్చు. నేనెందుకు లేవాలి? ఇంకొ కర్ని లెమ్మనండి.'

పోనీ ఇంకొకరి ఎదుట పేరే లేదు, కదా అని వాళ్ళంటే.

'ఎల్లా? నేను విజయవాడదాకా పోవాలి. ఇలా లేస్తూ కూర్చుంటే నా పని ఖాళీయే.'

జరగబోయే సంభాషణ మనసులో ఊహి స్తున్న వెంకట్రావు ఊహలు బస్సు ఒక్క సారి కుదుపుతో కదలగానే తెగిపోయాయి.

# అంతరాంతరాలు

ఆ కుదుపుకి నిలబడ్డ ఆ అమ్మాయి వెనక్కి తూలి, మళ్ళీ నిలదొక్కుకొని పైన ఉన్న బార్ పట్టుకొంది.

'వెధవ బస్సు కాకపోతే ముందరే ఆ బార్ని గట్టిగా పట్టుకోకూడదూ? ఇదంతా తను లేచి చోటివ్వడేమోనని వేషం' అను కున్నాడు వెంకట్రావు.

'ఇదంతా వెధవ డ్రైవరు వల్ల వచ్చింది. వాడు గనక్కాని ఆ కిటికీ దగ్గర కూర్చుంటా వుంటే ఇక్కడ కూర్చునే వాడు. అప్పుడు తను వాడి దూరంలో వుండడం వల్ల తనను లేపమనే ఛాన్సు తక్కువ వుం డేది' అలా అనుకొని మళ్ళీ తనకీ అక్కడ నిలబడ్డ వాళ్ళకీ జరగబోయే సంభాషణ మరోసారి నెమరు వేసుకోసాగాడు.

'హావ్ డు యూ థింక్ ఆఫ్ మి?'...

వెంకట్రావు మనసులో బెంగ బెంగగానే వుండగానే బస్సు ఆరేడు మైళ్ళు తిరిగి రైల్వేస్టేషన్ బస్సు స్టాండుకి వచ్చింది. నిల బడ్డ జనం అంతా తలుపుతీసుకొని అమ్మా యితో సహా దిగి పోయారు. వెంకట్రావు

## ఓం నమః శివాయ

కం. మంగళాంగా మకుట ధారీ.
మానవయ్యా అంతర్గత శివనామ పూజ
మిత భాషిణి నయ్యా
మిరము, మహేశా, అజ్ఞమృత్యుంజయా!

కం. ముక్తీశ్వరా మన్నింపుము
మూఢనై ప్రవర్తించినా గత దోషములన్
మృత్యు మదమణచి నైదివ
మా, ప్రణాలినై మురిసెద నీకృప
కప్పితినై!

కం. మెరుగ నాలో ప్రేమయన
మేలనో గ్రహించనైతి తక్కినై ప్రతికూలిన్
మై మరచి నిమగ్న నైతిన్
మొట్ట మొదట జనించె భక్తజన గన్న
మునసే

కం. మోహముతోని నిర్భీకా
హౌనమునాని మహోత్సవమున్ ప్రమ
ఖ్యాలింగా
మందమతిని మునలినై
మహానంద హృదయ పూర్వక వందన
లర్పించెదన్!

రచయిత్రి: శ్రీమతి సరస్వతి గారు

'అమ్మయ్య' అని ఊపిరి పీల్చుకున్నాడు వీళ్ళంతా బస్సు స్టాప్‌లో పనిచేసే షాప్ అన్నమాట. బస్సు ఆగగానే మళ్ళీ ఉక్క పోత మొదలయింది. 'ఉస్! వెనిక్కర కొన నుంచి కొనలేదు' అని విసుక్కొంది అలి వేలు. వెంకట్రావు మాట్లాడ లేదు. మళ్ళీ నాలుగు నిముషాల్లో బస్సు బయలు దేరింది.

ఆగకుండా ఇరవై నిముషాలు పరి గెట్టింది బస్సు. పైగా మీద నుంచి వచ్చిన గాలి తగిలి ప్రయాణీకు లందరికీ సేదతీర్చింది. హాయీ, చిన్నాడిగా కిటికీ లోంచి వస్తు బయటి చెట్లు చూసి నవ్వుకుంటూ ఉల్లాసంగా ఉన్నారు. 'చంటాడికే గాలి ఎక్కువ వస్తుందేమో, చెవి మీద బొంత కప్పు' అన్నాడు వెంకట్రావు. అందులో 'చూశావా! వెనిక్కర కొన్నాన్స్ తో రెండు నిముషాలకోసం' అన్న వ్యంగ్యం కూడా ఉంది. 'ఫరవాలేదు లెండి! అంత గాలేం వేసెయ్యడం లేదు' నిష్కారంగా అని అలివేలు చంటాడి చేతిలో మీదున్న వెంట్రుకల్ని అప్యాయంగా వెనక్కి తోసింది. వెంకట్రావు మాట్లాడలేదు. దాయకున్న మళ్ళీ ఇనపపెట్టె గుర్తొచ్చింది. ఓ సారి వెనక్కి తిరిగి చూశాడు. ఇనపెట్టె యథా స్థానంలోనే ఉంది. 'కాని కొంపమునిగేందుకి జరిగినట్లుందే?' వెంకట్రావు మరి కొంచెం నిశితంగా పరిశీలించాడు. 'నిజమే కొంపము నిగేందుకి జరిగినట్లుంది' కొంపతీసి అక్కడున్నాడికి నెత్తిమీద పడదు కదా! అక్కడున్నవాడి నెత్తి వేపు చూశాడు వెంకట్రావు. వాడికి మున్నూటి బట్టతల. సుమారు గుండులా ఉన్నాడు. పెట్టె వాడి బుర్ర మీద పడితే నాన్న పెద్ద దెబ్బే తగులుతుం దేమో? పెట్టె అనుకున్న ఏమున్నా ముచ్చో నాన్నకి వెండి మరచెంబు ఉంది. అది పసుకోబెట్టె నానిమెద పచ్చిపిరప పంచెలు పెట్టింది అలివేలు. ఆ చెంబు అంచు వాడిగా వుంటుంది. పాపం బట్టతలవాడి గుండు ఆ దెబ్బతో సరి!' అనుకున్నాడు వెంకట్రావు. 'లేచి వెళ్ళి పెట్టె సక్కగా పెట్టొస్తా' అనుకున్నాడు. కాని 'వీడికి పెట్టెగురించి ఇంత భయమేమిటి?' అను కుంటారేమో! వెంకట్రావు కదలలేదు. బట్టతలవాడి వేపు ఓ రెండు నిముషాలు చూశాడు. కాని వాడు ఇటువేపు చూడడం

లేదు కిటికీలోంచి బయటికి చూస్తున్నాడు విసుగెత్తి మళ్ళీ ముందుకి చూడ్డం మొదలెట్టాడు వెంకట్రావు. 'అయినా వాడి ఖర్మమీద వాడికి లేని బాధ్యత నాకెందుకు?' అనుకున్నాడు.

...'పత్లా! ష్! ఆగాలి!' అని అరిచాడు కండక్టర్. అది ఏ పల్లో వినపడలేదు వెంకట్రావుకి. 'ఎవరు బాబూ దిగాలి. దిగాలి,' కండక్టర్ అరిచేడు. నలుగురు ముతక బట్టలు కట్టుకున్నవాళ్ళు మెల్లిగా బస్సు దిగారు. వెంటనే వో గుంపు జోరీగల్లా తలుపు దగ్గర మూగింది. 'వో టిక్కెట్లు! వో టిక్కెట్లు' అనుకొంటూ. 'బాబా ఎక్కకండి! ఎవరు ఎక్కకండి! బస్సులో జాగా లేదు. సీట్లు లేవు. ఎవరు బాబూ! ఆ కమ్మీ పట్టుకుని వేలాడుకొస్తున్నారు? దిగండి! దిగండి!' వెంకట్రావు వెనక్కి చూశాడు. ఇప్పుడు దిగినవాళ్ళని కాక, ఇంకో ఇద్దరివి, మొత్తం ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయి. మరి జాగా లేదంటాడేం? కండక్టర్ మాటలు లక్ష్యపెట్టకుండా ఇద్దరు తోసుకొని ఎక్కేసారు. 'ఆడవాళ్ళెవరయినా ఉన్నారా?' అని వస్తున్న జనం మధ్యనించి వెంకట్రావు [illegible] సాగాడు. ఎవరూ ఉన్నట్టు కనిపించలేదు. 'బాబూ! టిక్కెట్లు తీసుకుని లోపలికి వెళ్ళండి! టిక్కెట్టు లేకుండా ఎక్కకూడదు.' ముందెక్కేసిన ఇద్దరితోనూ రాజీపడ్డట్టు కండక్టర్ మాట్లాడేడు. మిగతా వాళ్ళంతా కమ్మీలు పట్టుకుని నిలబడ్డారు. ముందున్నవాడు వెళ్ళవలసిన స్థలం పేరుచెప్పి టిక్కెట్టు ఇమ్మని డబ్బు ఇచ్చాడు. కండక్టర్ టిక్కెట్టు, చిల్లర తిరిగిచ్చాడు. అతను లెక్క చూసుకుని 'ఇదేంటయ్యా! పది పైసలు తక్కువిచ్చావ్' అన్నాడు. కండక్టర్ సీరియస్‌గా అతనివేపు చూసి 'అదుగో సీటు లేదంటే ఎక్కేస్తారు. మళ్ళీ బేరాలడతారు' అని గొణుక్కున్నాడు. ముందున్నవాడు గొణుక్కుంటూ లోపలికి నడిచాడు.

అందుకా ముందర సీట్లు లేవన్నది! అదన్నమాట కథ! అనుకున్నాడు వెంకట్రావు. 'వచ్చినవాళ్ళందరికీ సీట్లు లేవని, ఆ బస్సు తప్పిపోతుందేమోనన్న భయం కలిగింది. వాళ్ళందరి దగ్గరా, టిక్కెట్లు ఇచ్చినందుకూ, ఎక్కించినందుకూ, పది పైసలు గుంజుకుంటున్నాడన్న మాట. మరి ఇంతా ఖాళీగా ఉన్నప్పుడు తనదగ్గరెందుకు తీసుకున్నట్టు? వీల్లేదు! ఆ కండక్టరుని ఇలా వదిలెయ్యడానికి వీల్లేదు. తనకివ్వవలసిన పది పైసలూ ముక్కుమీద గుద్ది మరీ పుచ్చుకోవాలి. వెంకట్రావుకి దృఢనిశ్చయం కలిగింది. నిశ్చయమైతే కలిగింది కాని, పది పైసలూ ఎలా అడగాలో అర్థం కాలేదు. 'ఇదిగో కండక్టరూ! నువ్వు పది పైసలు ఇవ్వాలి నాకు' అంటే వాడు 'మీకెక్కడివ్వాలి సార్! చిల్లరంతా అప్పుడే ఇచ్చేసాను కదా?' అంటాడేమో. అప్పుడు వాడితో తగూ పెట్టుకోవాలి. పది పైసలకోసం ఇంత కక్కుర్తి పడుతున్నాడేమిటని బస్సులో వాళ్ళంతా తనని ఎగా దిగా చూస్తే? తన పరువు పోదూ? అలా కాదు. 'కండక్టరూ! విజయవాడకి టిక్కెట్టెంతోయ్?' అని అడగాలి 'రెండూ నలభై పైసలు సార్' అని వాడు చెపితే, మరి [illegible] టిక్కెట్టుకి పది రూపాయలు ఇస్తే రెండూ డెభ్భయి పైసలు తిరిగిచ్చావేం?' అని అడిగితే 'మీరు పొరబడి ఉంటారు సార్! నేను రెండూ ఎనభై పైసలిచ్చాను' అని వాడు దబాయిస్తే. ఇలా దబాయించే ధైర్యం ఉండబట్టే గాబోలు, వో నవ్వొకటి తన మొఖాన పారేసి పది పైసలు ఎగరేసుకుపోయాడు. వెంకట్రావుకి పళ్ళు పట పట లాడాయి. 'ఇలాంటి వెధవలమీద జాలి తలచకూడదు.' వెంకట్రావుకి ఒళ్ళు మండిపోయింది. బస్సు కదిలింది.

సన్నటి తారు రోడ్డు వెనక్కి జరిగిపోతూంది రోడ్డుమీద ఎండ ఎక్కువవడం మూలాన్నేమో, జనం పల్చగా ఉన్నారు. లారీలు కూడా అప్పుడప్పుడు వస్తున్నాయ్. సూరిగాడికీ, చిన్నాడికీ, ఉత్సాహం చప్పబడి నీరసంగా కూర్చున్నారు. ఇప్పుడు కిటికీ దగ్గరచోటు గురించి ఇద్దరికీ శ్రద్ధ ఉన్నట్టు లేదు. ఇద్దరూ ముందుకే చూస్తున్నారు. వెంకట్రావు రోడ్డు చూసి చూసి విసుగెత్తి, డ్రైవరుని చూడ్డం మొదలెట్టేడు. 'డ్రైవరు మరీ అంత సన్నగా ఉన్నాడేం?' అనుకున్నాడు. పాపం డ్రైవరు నిజంగానే సన్నంగా ఉన్నాడు. దానికితోడు పండిపోయిన జుట్టు, అందులో బట్టతల. 'ఈ మధ్య బట్టతలలు మరీ ఎక్కువైపోతున్నాయి' అనుకున్నాడు వెంకట్రావు. డ్రైవరుది బట్టతల. ఎర్ర పెట్టె కింద నున్నాయనది బట్టతల. ఆ మాటకొస్తే తనకి కూడా ఇప్పుడిప్పుడే వస్తూంది. వోసారి తల తడిమి చూసు


# సైనిక స్కూలు, కోరుకొండ.

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వసతులతో కూడిన ఏకైక విద్యా సంస్థ.

ఉత్తములైన బాలురకు లభించు సదవకాశములు:

(1) ఉన్నత స్థాయి విద్యా బోధన;
(2) దేశ రక్షణ దళములలో ఆఫీసర్లుగా చేరుటకు అపూర్వ అవకాశములు.
(3) భావి పౌరులుగా దేశమునకు కావలసిన ఉత్తమ శీల క్రమశిక్షణ, సత్ప్రవర్తన, ఆత్మ విశ్వాసము [illegible] విశాల దృష్టిని సంపాదించుట.

నెలసరి ఆదాయము రు. 600/- లకు మించని తల్లిదండ్రులు తమ పిల్లల కొరకు చెల్లించవలసిన పైకము అత్యల్పము.

వయో పరిమితి:— 2—7—1962 మరియు 1—7—1963 తేదీ మధ్య పుట్టిన బాలురై ఉండవలెను.

రాబోవు సైనిక స్కూలు ప్రవేశ పరీక్ష బహుశః 1972 జనవరి నెలలో జరుగును.

అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉపయోగించుకొనుచున్న ఈ సదవకాశమును మీరు చేజారనివ్వకండి. స్కూలు ప్రాస్పెక్టస్ (నిబంధనావళి) కావలసిన, సకాలములో ఈ క్రింది చిరునామాకు రు. 3/- లు మనియార్డరు ద్వారా పంపి పొందండి.

చిరునామా ప్రిన్సిపాలు
సైనిక స్కూలు, కోరుకొండ (S. O.)
విశాఖపట్నం జిల్లా (A. P.)

కున్నాడు. తర్వాత అలివేలు వేపు చూశాడు. అలివేలు మాత్రం ఇంకా చిన్న పిల్లలాగే వుంది. సన్నగా ఉండడం మూలాన్నయి కొంచెం చిన్నగా కనుపిస్తుంది. బస్సులో ఇంకా ఎంతమందికి బట్టతల ఉన్నాయా అని వెనక్కి తిరిగి చూశాడు వెంకట్రావు. ఇంకెవరికీ ఉన్నట్టు కనిపించలేదు. ఆ వరసలోనే చివరి సీటులో ఉన్నాయనకి ఉన్నట్టుంది. కాని ఆయన తల ముందువాడు భారీ మనిషి అవడంవల్ల అది కనిపించలేదు. ముందున్న భారీ మనిషి అటూ ఇటూ ఊగుతాడేమోనని చూద్దామని ఒక నిముషం చూశాడు. కాని వాడు కదలలేదు. గుండ్రాయిలా కూచున్నాడు. 'పోన్లే, దిగినప్పుడు చూద్దాం' అనుకున్నాడు. మళ్ళీ డ్రైవరును చూడ్డం మొదలెట్టాడు. డ్రైవరు స్టీరింగ్ వీల్‌మీద ఒక చెయ్యి వుంచి, రెండో చేత్తో జేబులో బీడీ తీసి, నోట్లో పెట్టుకున్నాడు. 'అదెలా వెలిగించుకుంటాడు?' అనుకున్నాడు వెంకట్రావు. డ్రైవరు మళ్ళీ అగ్గిపెట్టె కూడా తీసుకున్నాడు. తర్వాత స్టీరింగ్ వీలు కొన్ని క్షణాలు వదిలేసి, రెండు చేతుల్తో అగ్గిపుల్ల గీసి బీడీ ముట్టించాడు. బస్సు నలభయి మైళ్ళ స్పీడులో పోతూనే వుంది. హడలిపోయాడు వెంకట్రావు. 'ఆ స్టీరింగు వీలు గనక ఒక్క డిగ్రీ అటువేపు తిరుగుతే ఇంకేమైనా ఉందా? బస్సులోవాళ్ళంతా గోవిందా!' అయినా ఈ బస్సువాళ్ళకి బుద్ధి లేదు. బస్సు నడుపుతున్నపుడు సిగరెట్లు, బీడీలు డ్రైవరులు కాలిస్తే యావజ్జీవ కారాగారశిక్ష వేసెయ్యాలి. లేకపోతే ప్రమాదాలు తప్పవు. కాని ఓ బీడీ కాల్చినందుకు అంత శిక్ష అనవసరమేమో ననిపించింది. 'ఈ డ్రైవరులకి బీడీలు ముట్టించడానికి వేరే కుర్రాళ్ళని పెడితే మంచిదేమో! ఇప్పటికే ఈ బస్సులు నడపడంవల్ల నష్టమంట! ఇంకా కుర్రాళ్ళని ఎక్కడ పెడతారు? ఈ ప్రోబ్లెమ్‌కి సొల్యూషన్ ఏదీ ఉన్నట్టు కనిపించలేదు వెంకట్రావుకి. విధిలేక బీడీల ఆలోచన విరమించుకున్నాడు.

మళ్ళీ పది పైసల మాట జ్ఞాపకం వచ్చింది. కండక్టరు వేపు చూశాడు. కండక్టరు వెనకవేపు ఎవరితోనో దెబ్బలాడుతున్నాడు. 'టికెట్టు నలభయి పైసలయితే ముప్ఫయి అయిదే ఇస్తావేం?' అని ఒక ముసలావిడని అడుగుతున్నాడు. 'ముప్ఫై అయిదు లేకపోతే నలభయ్యేటి? నేను మొన్న జాతరప్పుడు వచ్చినాను కదా? అయిదు పైస లెక్కువ అడుగుతావేం?' అని దబాయిస్తూంది ముసిలిది. 'ఫరవాలేదే! ముసిలిది కూడా దబాయిస్తూంది. తనకి కన్నా ముసలామె నయం' అనుకున్నాడు వెంకట్రావు. అలా అనుకునేసరికి అతనికి పౌరుషం వచ్చింది. పళ్ళు పట పట లాడాయి. వెంటనే వెళ్ళిపోయాడు కాని తను మాత్రం ఆ పది పైసలు వదిలేవాడా? అయినా ఇప్పుడు మాత్రం వదుల్తాడా ఏమిటి? ఈసారి బస్సు ఆగగానే పుచ్చుకోడూ? ఇదిగో కండక్టరూ! విజయవాడకి టిక్కెట్టెంతోయ్?' మళ్ళీ కండక్టరుతో పది పైసలు ఇప్పించడానికి చెయ్యవలసిన సంభాషణ బుర్రలో తిరగడం మొదలెట్టింది.

బస్సు ఖణేలుమని ఒక్కసారి ఆగింది. 'సీటు లేవంటే ఆపుతావేమయ్యా స్వామీ?' కండక్టరు డ్రైవరు మీద విసుక్కున్నాడు. డ్రైవరు సన్నటి మెడని ఓసారి వెనక్కి తిప్పి మళ్ళా ముందుకి చూడ్డం మొదలెట్టాడు. తలుపు దగ్గర మళ్ళీ జనం గుమిగూడారు. ఈసారి కూడా కండక్టరు ఒక్కొక్కరి దగ్గర దబాయించి డబ్బులు పుచ్చుకుని బస్సెక్కించడం మొదలెట్టేడు. సీట్లు నిండిపోయినా ఎక్కించాడు. వెంకట్రావుకి మండిపోతూంది. 'వీడెంత బిజినెస్ నడుపుతున్నాడూ! లాభంలేదు, తనేదో చెయ్యాల్సిందే. 'ఇలాంటి వాళ్ళంటే దేశం ఎలా బాగుపడుతుంది. అందుకే ఇలా ఏడుస్తూంది. కానియ్యి. వీడి అంతు కనుక్కుంటాను. కాని కండక్టరు అంతు ఎలా కనుక్కోవాలో అర్థం కాలేదు వెంకట్రావుకి. బస్సు బయలుదేరింది.

...బస్సు ఆగింది. జనం బస్సు మీద ఎగబడ్డారు. కండక్టరు అందిన వాళ్ళకి టిక్కెట్లిచ్చి 'ఇంక ఖాళీ లేదు! రైట్!' అన్నాడు. ఇంతలో ఓ ముసలమ్మ తోసుకుని బస్సెక్కబోతుంది. కండక్టరు ఆమె చేయి తీసి, ఆమెను వెనక్కి తోసాడు. ముసలమ్మ రోడ్డు మీద పడిపోయింది. కండక్టరు చూసి 'ఇంకెప్పుడూ ఇలా ఎక్కకమ్మా' అని 'రైట్' అన్నాడు. బస్సు బయలుదేరింది. వెంకట్రావుకి మండిపోయింది. లేచి 'స్టాప్' అని అరిచాడు. డ్రైవరు హడలిపోయి బస్సు ఆపాడు. కండక్టరు దగ్గరకు వచ్చి వెంకట్రావు 'నీకు మతి లేదంటయ్యా? ముసలావిడ బస్సెక్కబోతూంటే తోసేస్తావా? జాగ్రత్త! నిన్నేం చేస్తానో' అన్నాడు. కండక్టరుకి కళ్ళు ఎర్రగా అయాయి. 'ఏం సార్! నీతులు చెప్తున్నారు? మీరు చెయ్యండి ఈ ఉద్యోగం చూస్తాను' అన్నాడు. 'ఏం కూశావురా రాస్కెల్! నన్ను కండక్టరు ఉద్యోగం చెయ్యమంటావా?' అని గూబ మీద ఒకటిచ్చాడు వెంకట్రావు. ఆ దెబ్బకి కళ్ళు తిరిగి పడ్డాడు కండక్టరు. డ్రైవరు పరుగెత్తుకుని వచ్చాడు. అసలే సన్నంగా ఉన్నాడు. వణికిపోతున్నాడు. 'నువ్వు వణక్కు! నిన్నేం చెయ్యనులే' అని హామీ ఇచ్చాడు వెంకట్రావు. డ్రైవరు వణకడం మానేశాడు. బస్సులో వాళ్ళంతా కండక్టరుని రకరకాలుగా తిట్టడం మొదలెట్టేరు. 'అందరి దగ్గరా పదేసి, ఇరవదేసి పైసలు ఎక్కువ పుచ్చుకుంటాడు సార్!' అన్నాడొకడు. వెంకట్రావుకి పది పైసల సంగతి గుర్తొచ్చింది. కండక్టరు చొక్కా పట్టుకుని 'విజయవాడకి టిక్కెట్టెంత' గదమాయించి అడిగాడు. వాడు వణికిపోతూ 'రెండూ నలభై సార్!' అన్నాడు. 'మరి ఆ పది పైసలు తగ్గించి ఇచ్చావేం?' అని మరొక దెబ్బ వేశాడు కండక్టరుని వెంకట్రావు. ఆ దెబ్బకి కండక్టరు కాళ్ళ మీద పడ్డాడు. 'క్షమించండి సార్! పొరపాటు జరిగిపోయింది.' సంచీలోంచి పది పైసలు తీసి ఇచ్చేసాడు. 'ఇంకా ఎవరెవరి దగ్గర తీసుకున్నావో అందరికీ ఇచ్చెయ్యి!' కండక్టరు అందరికీ ఇచ్చేసాడు. 'ఊం! బుద్ధి కలిగి వుండు! ఇంకెప్పుడూ అమర్యాదగా ప్రవర్తించకు!' వెంకట్రావు కండక్టరు చొక్కా వో గుంజు గుంజి వెళ్ళి సీటులో కూర్చున్నాడు. అందరూ మాట్లాడకుండా నిశ్శబ్దంగా సీట్లలో సర్దుకున్నారు. అలివేలు ఆశ్చర్యంగా వెంకట్రావు వేపు చూడడం మొదలెట్టింది. బస్సు బయలు దేరింది...

'ఏమండీ! ఏమండీ! ఏమిటలా కూర్చున్నారు? దిగండి! విజయవాడ వచ్చేసింది.'

అలివేలు కుదపగానే ఉలిక్కిపడి వెంకట్రావు లేచాడు. చుట్టూ చూశాను. విజయవాడ స్టేషనులో ఆగి ఉంది బస్సు. అప్పటికే సగం మంది దిగిపోయారు. గాభరాపడి వెంకట్రావు లేచి నిలుచున్నాడు. 'సామానన్నీ ఉన్నాయా? ఎర్రపెట్టేది? ఒరే వాడెవడో ఎర్ర పెట్టె పట్టుకుని దిగి పోతున్నాడు చూడు' అన్నాడు.

'అవును బావా! వాడు కూలీట. ఎర్ర పెట్టె పట్టుకుని దిగి పోతున్నాడు. ఇందాకెవడో బుట్ట పట్టుకొని దిగిపోయాడప్పుడే' అన్నాడు సూరిగాడు. 'దిగిపోయా—? వెధవ! నువ్వేం చేస్తున్నావ్ మామా. వాడు దిగిపోతూంటే?' కసిరాడు వెంకట్రావు. 'హవ్వంవంతే! సామాను చూడవలసింది వాడా ఏమిటి? బాగానే ఉంది వరస! ముందు మీరు దిగి నడండి! వాళ్ళు సామాన్లు పట్టుకొని ఎక్కడికీ పోరు! అక్కడే ఉంటారు!' గదమాయించింది అలివేలు.

ఆ తర్వాత లగేజి కూలీతో అర్ధ గంట దెబ్బలాడి, వాళ్ళకి అర్ధ రూపాయిచ్చి వదిలించుకునేసరికి, వెంకట్రావు తల్ప్రాణం తోకకి వచ్చింది. ఇంక బేరమాడే ఓపిక లేక రిక్షావాడు అడిగిన ధరకి అందరితో సూరికా ఎక్కేసాము. అంతలో కండక్టరు ఇవ్వవలసిన పది పైసలు మళ్ళీ గుర్తుకొచ్చింది. 'అరె! అలివేలూ! కండక్టరు పది పైసలివ్వాలి, అడిగొస్తా నుండు' అని దిగబోయాడు. అలివేలు ఒక్క క్షణం వెంకట్రావు ముఖంలోకి చూసి, 'మీకి మధ్య మతిగాని పోవడం లేదు కదా' అంది. వెంకట్రావు చప్పబడిపోయాడు. అలివేలుకేం తెలుసు ఆ పది పైసల వెనుకనున్న కథ—

'మాష్టారూ! విజయవాడ వచ్చేసింది దిగరా?' పక్కనున్నాయన భుజం తట్టేసరికి ఈ లోకంలో పడ్డాను. 'అరె! విజయవాడ అప్పుడే వచ్చేసిందా?' అన్నాను. 'భలేవారే! బస్సు లేటైపోయింది. రెండు గంటల్లో రావలసింది మూడు గంటల్లో వచ్చింది. ఇంకా నయం' అన్నాడు ఆయన దిగిపోతూ. 'ముగ్గురి పిల్లలతో, పెళ్ళాంతో నా ముందు కూచుని ప్రయాణం చేసిన బట్ట తలాయన ఏడీ? ఆయన తలలో యిలాంటి ఊహలు మెదిలి ఉంటాయని నేననుకున్నందుకు మనసులోనే ఆయనకు క్షమాపణ చెప్పుకున్నాను.

దిగి కండక్టరు కోసం చూసాను. 'అరె! పది పైసలు ఇవ్వకుండానే వెళ్ళిపోయాడే!' ●



Shilpi-HPMA-29/71 Tel